సైబర్ మోసాలతో తస్మాత్ జాగ్రత్త

సంగారెడ్డి కలెక్టరేట్, డిసెంబర్ 6: మారుతున్న సాంకేతిక కాలంలో సైబర్ మోసాలు పెరిగిపోతున్నాయని, ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ డీఎస్పీ రఘు విద్యార్థులకు సూచించారు. బుధవారం స్థానిక తారా ప్రభుత్వ కళాశాలలో జిల్లా సైబర్ క్రైమ్ పోలీసుశాఖ, కళాశాల ఎన్ ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ క్రైమ్స్పై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ హాజరై మాట్లాడారు. తమ ఫోన్కు వచ్చే అపరిచిత మెస్సేజ్లు, లింకులకు ఎట్టిపరిస్థితుల్లో స్పందించవద్దని హితవు పలికారు. ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీ చెప్పాలని అడిగితే చెప్పవద్దన్నారు. ఫోన్లో ఎలాంటి అనుకోని నగదు లావాదేవీలు జరిగినా వెంటనే 1930కి ఫోన్ చేయాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై ఎప్పటికపుడు అవగాహన పెంచుకోవాలని, తద్వారా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్ పోలీసు అధికారులు యాదగిరి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగదీశ్వర్ విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

మెదక్ అర్బన్, డిసెంబర్ 6 : సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్ అన్నారు. బుధవారం హవేళిఘనపూర్ మండలంలోని డైట్ కళాశాలలో 'సైబర్ జాగరూకత దివస్' సందర్భంగా సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల నగదును దోచుకుంటున్నారన్నారు. సైబర్ నేరాల బారిన పడే వారి సంఖ్య పెరుగుతున్నదన్నారు. సైబర్ నేరాల గురించి 1930 టోల్ ఫ్రీ నెంబర్ లేదా https://cybercrime. gov.in/ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ సుభాష్చంద్రబోస్, సీఐ సురేశ్, మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్బాబు, సెక్టోరల్ ఆఫీసర్ సతీశ్కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఆదర్శ పాఠశాల విద్యార్థులు

బొల్లారం, డిసెంబర్ 6 : బొల్లారం మున్సిపల్ పరిధిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ, పీడీ శశిరేఖ పేర్కొన్నారు. ఈ నెల 7, 8, 9 తేదీల్లో హనుమకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే క్రీడల్లో 10 తరగతి విద్యార్థి సంధ్య (జావలిన్ త్రో), ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి శశివర్ధన్ (షాట్ పుట్) అండర్-17 విభాగంలో ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు.

మాజీ సీఎం కేసీఆర్ను అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ బుధవారం ఎర్రవల్లిలో కలిశారు. ఈ సందర్భంగా అందోల్లో ఓటమికి గల కారణాలను ఆయనకు వివరించారు. మళ్లీ గెలుపు మనదేనని, కార్యకర్తలను జాగ్రత్తగా చూసుకోవాలని భుజం తట్టి ప్రోత్సహించారని ఈ సందర్భంగా కేసీఆర్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

-అందోల్, డిసెంబర్ 6

సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సంతోష్, ఎఫ్ఎఫ్యు నాయకులు

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్రెడ్డిని సన్మానించిన కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్సీ సంతోష్, ఎఫ్ఎఫ్యు నాయకులు

ఎమ్మెల్యేలు హరీశ్రావు, కొత్త ప్రభాకర్రెడ్డికి శుభాకాంక్షలు

గజ్వేల్ అర్బన్, డిసెంబర్ 6 : సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్రెడ్డికి గజ్వేల్ కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్సీ సంతోష్, ఎఫ్ఎఫ్యూ, అల్మదత్ యూనియన్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం హైదరాబాద్లో వారి నివాసాల్లో కలిసి ఎన్సీ సంతోష్తోపాటు ఎఫ్ఎఫ్యూ సభ్యులు వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

చిలిపిచెడ్: ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిని కలిసిన వైస్ ఎంపీపీ విశ్వంభరస్వామి

సునీతారెడ్డికి అభినందనల వెల్లువ

కొల్చారం, డిసెంబర్ 6 : నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. బుధవారం మండలంలోని తుక్కాపూర్ నేతలు శివ్వంపేట మండలం గోమారంలో ఎమ్మెల్యే సునీతారెడ్డిని కలిసి అభినందించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఆత్మ డైరెక్టర్ ఆంజనేయులు, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

సునీతాలక్ష్మారెడ్డిని కలిసి నాయకులు

చిలిపిచెడ్, డిసెంబర్ 6 : నర్సాపూర్ ఎమ్మెల్యేగా వాకిటి సునీతాలక్ష్మారెడ్డిని బుధవారం ఆమె స్వగృహంలో చిలిపిచెడ్ వైస్ ఎంపీపీ విశ్వంభర స్వామి, రైతు బంధు సమితి అధ్యక్షుడు రాజిరెడ్డి, గ్రామస్తులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో శీలాంపల్లి, సోమక్కపేట బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, సంగయ్య, యాదాగౌడ్, విఠల్, కార్యకర్తలు ఉన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

వెల్దుర్తి, డిసెంబర్ 6 : ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిని బుధవారం మండలంలోని శెట్పల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు పడిగె నర్సింలుల ఆధ్వర్యంలో పలువురు నాయకులు, గ్రామస్తులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నాయకులు సిద్ధి రాములు, రాజుగౌడ్, పలువురు ఉన్నారు.

దైవారాధనతో మానసిక ప్రశాంతత

గజ్వేల్ అర్బన్, డిసెంబర్ 6 : దైవారాధనతో మానసిక ప్రశాంతత లభిస్తున్నదని అఖిలభారత హనుమాన్దీక్షా పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామీజీ అన్నారు. బుధవారం కన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవీ పారాయణంలో భాగంగా మహిళలు అమ్మవారికి 108 రకాలప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. కార్యక్రమంలో అఖిలభారత హనుమాన్దీక్షా పీఠాధిపతి పాల్గొని భక్తులనుద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, ఆలయ అర్చకులు దేశపతి శంకరశర్మ, ఆర్యవైశ్య నాయకులు సిద్ధి భిక్షపతి, సత్యనారాయణ, సంతోష్, రమేశ్, శ్రీనివాస్, ప్రశాంత్, శివ, కుమార్, ఉమేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావును చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్ కలిశారు. హైదరాబాద్లోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎంపీపీ కలిలి తిరుపతి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్రెడ్డిని బీఆర్ఎస్ జిల్లా నాయకులు కిషన్రావు దేశ్ముఖ్తోపాటు పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. -చేగుంట, డిసెంబర్ 6

సంగారెడ్డి ఎమ్మెలే చింతా ప్రభాకర్ను సిద్దిపేట జిల్లా పద్మశాలీ సంఘం ప్రధాన కార్యదర్శి బూర మల్లేశం, ప్రచార కార్యదర్శి ముదిగొండ శ్రీనివాస్, నేతలు భిక్షపతి, ప్రభాకర్ కలిసి అభినందనలు తెలిపారు.

-సిద్దిపేట టౌన్, డిసెంబర్ 6

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ M/s. వంశీ గ్రూప్, ప్రాతినిధ్యం వహించు దాని MD. S. మల్లేష్, తండ్రి లేట్ మల్లయ్య, R/o. అలియాబాద్, శామీర్పేట్ మండలం, మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లావారు సిద్ధిపేట జిల్లా, కొండపాక మండలం, లకుడారం గ్రామం వద్దగల ఎ. 1-22 విస్తీర్ణం మొత్తం, పట్టాపాస్ బుక్ నం. T10120121326 ప్రకారం మరియు సర్వే నం. 208/ఉ/3, 208/ఉ/3/1, 208/ఉ/3/2, 208/ఉ/1/2, 208/ఉ/1, 208/ఉ/2/2 మరియు 208/ఉ/3/2 మరియు **సరిహద్దులు: ఉత్తరం:** మారు యాదగిరి రావు వ్యవసాయ భూమి, దక్షిణం: ఇతరుల సీలింగ్ భూమి, **తూర్పు:** రోడ్, **పడమర:** ఇతరుల సీలింగ్ భూమి కలిగిన వ్యవసాయ భూమి కొనుగోలు కొరకు శ్రీ గడిపల్లి స్వామి, తండ్రి బాలేశ్వర్, R/o. H.No. 11-69-21, బాలాజీ ఎన్క్లేవ్స్, గజ్వేల్ గ్రామం & మండలం, సిద్దిపేట జిల్లా వారితో 05 డిసెంబర్, 2023 తేదీన అమ్మకం ఒప్పందం కుదుర్చుకున్నారు మరియు టోకెన్ అడ్వాన్స్ మరియు అమ్మకం ప్రతిఫలంలో కొంత మొత్తం చెల్లించారు.

సదరు ఆస్తిపై ఎవరైనా వ్యక్తి లేదా వ్యక్తులు ఏదేని క్లెయిమ్, హక్కు, టైటిల్ లేదా ప్రయోజనం కలిగి ఉంటే, నేటి నుండి (7) రోజులలోగా టైటిల్ యొక్క సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకందారును సంప్రదించవచ్చును. లేని యెడల నా క్లయింట్ తనపేరున రిజిస్టర్డ్ సేల్ డీడ్ ఎగ్జిక్యూట్ చేయుట ద్వారా లావాదేవీ పూర్తి చేస్తారు. తరువాత అందిన అభ్యంతరాలు ఏవైనా చెల్లవు మరియు వదులుకున్నట్లుగా భావించబడతాయి.

సం/- శ్రీ చింతల యాదయ్య,
రెడ్డబోయిన అంజయ్య, సిహెచ్. రాజు, అడ్వకేట్స్
H.No. 23-78/11, 15th క్రాస్, R.K. నగర్, ఆనంద్బాగ్, మల్కాజ్గిరి,హైదరాబాద్.
సెల్: 9849269006, 97018 14442

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ M/s. వంశీ గ్రూప్, ప్రాతినిధ్యం వహించు దాని MD. S. మల్లేష్, తండ్రి లేట్ మల్లయ్య, R/o. అలియాబాద్, శామీర్పేట్ మండలం, మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లావారు సిద్ధిపేట జిల్లా, కొండపాక మండలం, లకుడారం గ్రామం వద్దగల ఎ. 5-32.5 మొత్తం విస్తీర్ణం, పట్టా పాస్బుక్ నం. T10120121247 ప్రకారం మరియు సర్వే నం. 208/ఆ/1/1, 208/ఆ/1/2, 208/ఆ/2/2, 208/ఆ/2/1, 208/ఆ/3/1, 208ఆ/3/2, 208/ఆ/3/3, 208/ఆ/4, 208/ఈ/5, 208/ఈ/2, 208/ఈ3/1, 208/ఉ/3/4, 208/ఊ/1/1, 208/ఊ/2/1/2, 208/ఊ/3/1/1, 208/ఊ/3/1/2, 209/ఆ/3/1 మరియు 209/ఆ/3/2 మరియు **పార్ట్-1 సరిహద్దులు: ఉత్తరం:** యాదయ్య వ్యవసాయ భూమి, **దక్షిణం:** పొరుగువారి భూమి, **తూర్పు:** పొరుగువారి భూమి, **పడమర:** రోడ్ మరియు **పార్ట్-II సరిహద్దులు: ఉత్తరం:** యాదయ్య వ్యవసాయ భూమి, **దక్షిణం:** జి. స్వామి వ్యవసాయ భూమి, **తూర్పు:** రోడ్, **పడమర:** పొరుగువారి సీలింగ్ భూమి కలిగిన వ్యవసాయ భూమి కొనుగోలు కొరకు శ్రీ మారు యాదగిరి రావు, తండ్రి వెంకట్రావు, R/o. H.No., లకుడారం గ్రామం, కొండపాక మండలం, సిద్దిపేట జిల్లా వారితో 05 డిసెంబర్, 2023 తేదీన అమ్మకం ఒప్పందం కుదుర్చుకున్నారు మరియు టోకెన్ అడ్వాన్స్ మరియు అమ్మకం ప్రతిఫలంలో కొంత మొత్తం చెల్లించారు.

సదరు ఆస్తిపై ఎవరైనా వ్యక్తి లేదా వ్యక్తులు ఏదేని క్లెయిమ్, హక్కు, టైటిల్ లేదా ప్రయోజనం కలిగి ఉంటే, నేటి నుండి (7) రోజులలోగా టైటిల్ యొక్క సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకందారును సంప్రదించవచ్చును. లేని యెడల నా క్లయింట్ తనపేరున రిజిస్టర్డ్ సేల్ డీడ్ ఎగ్జిక్యూట్ చేయుట ద్వారా లావాదేవీ పూర్తి చేస్తారు. తరువాత అందిన అభ్యంతరాలు ఏవైనా చెల్లవు మరియు వదులుకున్నట్లుగా భావించబడతాయి.

సం/- శ్రీ చింతల యాదయ్య,
రెడ్డబోయిన అంజయ్య, సిహెచ్. రాజు, అడ్వకేట్స్
H.No. 23-78/11, 15th క్రాస్, R.K. నగర్, ఆనంద్బాగ్, మల్కాజ్గిరి,హైదరాబాద్.
సెల్: 9849269006, 97018 14442

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ M/s. వంశీ గ్రూప్, ప్రాతినిధ్యం వహించు దాని MD. S. మల్లేష్, తండ్రి లేట్ మల్లయ్య, R/o. అలియాబాద్, శామీర్పేట్ మండలం, మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లావారు సిద్ధిపేట జిల్లా, కొండపాక మండలం, దుద్దడ గ్రామం వద్దగల ఎ.1-01 గుంటల విస్తీర్ణం, పట్టాపాస్ బుక్ నం. T10120020624 ప్రకారం మరియు సర్వే నం. 285 అ/1/1 మరియు **సరిహద్దులు: ఉత్తరం:** చిలుముల అంజయ్య, **దక్షిణం:** పొన్నం శ్రీను, **తూర్పు:** చిలుముల శ్రీనివాస్ వ్యవసాయ భూమి, **పడమర:** రోడ్ కలిగిన వ్యవసాయ భూమి కొనుగోలు కొరకు చిల్ముల సత్యనారాయణ, తండ్రి సాంబయ్య, R/o. దుద్దడ గ్రామం, కొండపాక మండలం, సిద్దిపేట జిల్లావారితో 05 డిసెంబర్, 2023 తేదీన అమ్మకం ఒప్పందం కుదుర్చుకున్నారు మరియు టోకెన్ అడ్వాన్స్ మరియు అమ్మకం ప్రతిఫలంలో కొంత మొత్తం చెల్లించారు.

సదరు ఆస్తిపై ఎవరైనా వ్యక్తి లేదా వ్యక్తులు ఏదేని క్లెయిమ్, హక్కు, టైటిల్ లేదా ప్రయోజనం కలిగి ఉంటే, నేటి నుండి (7) రోజులలోగా టైటిల్ యొక్క సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకందారును సంప్రదించవచ్చును. లేని యెడల నా క్లయింట్ తనపేరున రిజిస్టర్డ్ సేల్ డీడ్ ఎగ్జిక్యూట్ చేయుట ద్వారా లావాదేవీ పూర్తి చేస్తారు. తరువాత అందిన అభ్యంతరాలు ఏవైనా చెల్లవు మరియు వదులుకున్నట్లుగా భావించబడతాయి.

సం/- శ్రీ చింతల యాదయ్య,
రెడ్డబోయిన అంజయ్య, సిహెచ్. రాజు, అడ్వకేట్స్
H.No. 23-78/11, 15th క్రాస్, R.K. నగర్, ఆనంద్బాగ్, మల్కాజ్గిరి,హైదరాబాద్.
సెల్: 9849269006, 97018 14442

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314356-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నేడు గూడురులో శ్రీగురుపీఠం శిలాన్యాసం

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న శ్రీగురుపీఠం చైర్మన్ శివకుమార్గౌడ్, శాస్త్రుల వెంకటేశ్వరశర్మ

శివ్వంపేట, డిసెంబర్ 6 : మండలంలోని గూడురు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీగురుపీఠం స్థాపన కోసం గురువారం ఉదయం 8:40 గంటలకు శిలాన్యాసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీగురుపీఠం చైర్మన్, హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్గౌడ్ తెలిపారు. విశ్వయోగి విశ్వంజి మహారాజ్, వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య శిలాన్యాసం నిర్వహించనున్నట్లు తెలిపారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రఘునందన్రావుకు వేదపండితులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మతో కలిసి చైర్మన్ శివకుమార్గౌడ్, జిల్లా గౌడసంఘం అధ్యక్షుడు అశోక్గౌడ్స్వామి ఆహ్వాన పత్రిక అందజేశారు. శిలాన్యాసం కార్యక్రమానికి ప్రముఖులు హాజరుకానున్నట్లు ప్రసాద్ చారిటబుల్ ట్రస్టు ఎండీ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్ తెలిపారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు, ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్రావు హాజరుకాన్నట్లు చెప్పారు.

మహోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

గోమారంలో ఎమ్మెల్యే సునీతారెడ్డికి ఆహ్వానపత్రికను అందజేస్తున్న ఎంపీపీ, సర్పంచ్

శివ్వంపేట, డిసెంబర్ 6 : మండలంలోని ఏదుల్లాపూర్ గ్రామంలో గురువారం నుంచి గ్రామదేవతల ప్రతిష్ఠ మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, సర్పంచ్ కల్లూరి కీర్తనాహనుమంతరావు తెలిపారు. ఉత్సవాలకు రావాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డిని బుధవారం కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కల్లూరి వెంకటేశ్, మర్రి మహేందర్రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.